మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 25-07-2025 | సంపుటి : 14 | సంచిక :49 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Friday | 25-07-2025 | Volume :14 | Issue:49 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో విలుకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


## తెలంగాణకు సోలార్ బూస్ట్:

## రైతులకు 450 మెగావాట్ల విద్యుత్, 20 వేల పంపులు



రైతుల భవిష్యత్తు కోసం, దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం.. సాగుకు సౌరశక్తే మార్గం అంటూ కేంద్ర గనుల, బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ప్రధానమంత్రి కుశుమ్ యోజన ఫోకస్‌ను గుర్తు చేస్తూ తెలంగాణ రైతులకు భారీ ఊరట కలిగించే ప్రకటనను ఎక్స్ వేదికగా చేశారు.

"ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచన ప్రకారం%ౌ% వివిధ వ్యవసాయ భూముల్లో గ్రిడ్‌కి అనుసంధానమైన సోలార్ పవర్ ప్లాంట్లు, స్వతంత్రంగా పనిచేసే సౌర వ్యవసాయ వంపులు, గ్రిడ్‌తో అనుసంధానమైన సోలార్ పంపులను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు శక్తి భద్రత, నీటి భద్రత, ఆదాయ వృద్ధి, డీజిల్ ఆధారిత వ్యవసాయంపై ఆధారాన్ని తగ్గించడం, పర్యావరణ కాలుష్యాన్ని నివారించడం వంటివి ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకున్నట్టు" అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణకు ప్రత్యేకంగా మరో 450 మెగావాట్ల సామర్థ్యం మంజూరు

ఈ సందర్భంగా కేంద్ర పునరుత్పాదక శక్తి శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషికి కృతజ్ఞతలు తెలుపుతూ, "తెలంగాణకు అదనంగా 450 మెగావాట్ల డీసెంట్రలైజ్డ్

2 లో

# ఈ నెల 25న తెలంగాణ కేబినెట్ భేటీ

తెలంగాణ కేబినెట్ భేటీ శుక్రవారం జరగనుంది. సచివాలయంలో సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో కులగణన, గోశాల పాలసీ, జూనియర్ కళాశాలల పోస్టుల మంజూరు సహా పలు అంశాలపై చర్చించనున్నారు. స్వతంత్ర నిపుణుల కమిటీ ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన కులగణన నివేదికను క్యాబినెట్‌లో ప్రవేశపెట్టి చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రంలో కులాల వారీగా గణాంకాల సేకరణ, ఆపై విధానాలు రూపొందించాలనే దిశగా ఈ చర్చ జరగనుంది.

గోశాల పాలసీకి తుది ఆమోదం

వివిధ గోశాలల నిర్వహణ, ఆర్థిక సాయం, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి రూపొందించిన గోశాల పాలసీపై ఈ సమావేశంలో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది .

జూనియర్ కళాశాలల పోస్టులకు ఆమోదం

నూతనంగా ప్రారంభించబోతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలు కోసం అవసరమైన అధ్యాపకుల పోస్టుల మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది.




రేషన్ కార్డుల పంపిణీపై మార్గదర్శకాలు

జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు రేషన్ కార్డుల పంపిణీ జరగనున్న నేపథ్యంలో ఈ ప్రక్రియకు సంబంధించి మార్గదర్శకాలపై మంత్రివర్గంలో చర్చించే అవకాశం ఉంది.

ఇతర కీలక అంశాలపై చర్చ

ఇందిరమ్మ ఇళ్లు, యూరియా సరఫరా, మంత్రుల జిల్లాల పర్యటనల్లో ఎదురైన అంశాలు, సాగునీటి ప్రాజెక్టుల అంచనాల పెంపు, మత్స్య సహకార సంఘాలకు పర్సన్ ఇన్‌ఛార్జ్ నియామకాలపై కూడా ఈ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశముంది.

ఢిల్లీలో సీఎం, డిప్యూటీ సీఎం..

ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో ఉన్నారు. కులగణనపై ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రేవంత్ రాహుల్, ఖర్గేలతో సమావేశమై పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం లభించేలా చూడాలని కోరారు. బీజేపీ ఈ బిల్లును అడ్డుకునేందుకు అడుగడుగునా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మరోవైపు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌ను కేంద్ర హోంశాఖకు పంపించారు.

## పెన్షన్‌ల పంపిణీలో కొత్త టెక్నాలజీ

హైదరాబాద్: పెన్షన్‌ల పంపిణీలో కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా పింఛన్ అందించేందుకు నూతన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. పెన్షన్లు అందించడం సామాజిక బాధ్యతని మంత్రి ఉద్ఘాటించారు. చేయూత పెన్షన్ల పంపిణీపై ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క ఇవాళ(గురువారం జులై24) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ రివ్యూకి సెర్ప్ సీఈవో దివ్య, దేవరాజన్, డైరెక్టర్ గోపీ, జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. పేదరిక నిర్మూలన కోసం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా క్యాంటీన్‌లు ఇస్తున్నామని వెల్లడించారు. ప్రమాద బీమా ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు మంత్రి సీతక్క. 15 సంవత్సరాల వయస్సు నుంచే మహిళా సంఘాల్లో సభ్యులుగా అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం బాగుపడుతుందని ఉద్ఘాటించారు. ఆర్టీసీలో 200 కోట్ల మహిళా ప్రయాణాలు జరిగాయంటే.. మహిళలకు ఫ్రీ బస్సు బాగా ఉపయోగపడుతోందని స్పష్టం చేశారు. మహిళలు ఫ్రీ బస్ ఎక్కడమే కాదని.. వారిని ఆ బస్సులకు ఓనర్లను చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. పేదరికం తగ్గించకపోతే సమాజంలో అంతరాలు పెరుగుతాయన్నారు మంత్రి సీతక్క.నిజమైన లబ్ధిదారులకు పింఛన్లు చేరే విధంగా అధికారులు కఠిన నిబంధనలు అమలు చేయాలని సూచించారు. అనర్హులు పెన్షన్ తీసుకుంటే పేదవారికి అన్యాయం చేసినట్లు అవుతుందని తెలిపారు. సాంకేతిక కారణాలతో పింఛన్లు ఆలస్యమయితే



ముందే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఫేషియల్ రికగ్నైజేషన్ ద్వారా అర్హులకే పింఛన్లు అందుతున్నాయని స్పష్టం చేశారు. ప్రతీ నెల రూ.1000 కోట్ల పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. పిల్లలు వదిలేసిన తల్లిదండ్రులకు ప్రభుత్వం ఇచ్చే పెన్షనే చేయూతని.. అదే వారి ధైర్యమని ఉద్ఘాటించారు. ఈ క్రెడిట్ అంతా ఐఏఎస్ దివ్యకే దక్కుతుందని... అలాగే ప్రతీ అధికారి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. అధికారులు పెన్షనర్ల కష్ట సుఖాలు తెలుసుకోవాలని.. మానవ సేవే మాధవ సేవని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## ఈ నెల 26న తెలంగాణ జాగృతి లీడర్ శిక్షణ ప్రారంభం

తెలంగాణలో రాజకీయ, సామాజిక చైతన్యాన్ని మరింత పెంచేందుకు ఈ నెల 26న రెండు కీలక కార్యక్రమాలు జరగనున్నాయి. ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి సంస్థ యువత, మహిళలను నాయకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్‌లో లీడర్ శిక్షణ తరగతులను నిర్వహిస్తోంది. అదే రోజు, భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాచారంలోని కన్వెన్షన్‌లో రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ రెండు కార్యక్రమాలు రాష్ట్రంలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడనున్నాయి. తెలంగాణ జాగృతి సంస్థ, ఎమ్మెల్సీ కవిత నాయకత్వంలో యువత, మహిళలను బలమైన నాయకులుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది.



కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్‌లో జరిగే ఈ కార్యక్రమం ద్వారా నాయకత్వ లక్షణాలను, సామాజిక సమస్యలపై అవగాహన, నిర్ణయాధికార నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా

2 లో

## మల్లారెడ్డికి నోటీసులు



మేడ్చల్: కొంపల్లిలో మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి కుమారుడు సీహెచ్ భద్రారెడ్డి రాజభవనంపై ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ అధికారులు ఇవాళ (గురువారం, జులై24) సోదాలు నిర్వహించినట్లు వదంతులు గుప్పుమన్నాయి. మల్లారెడ్డి హాస్పిటల్స్, సూరారంలోని మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో ఆర్థిక లావాదేవీలను పరిశీలించినట్లు ప్రచారం జరిగింది. అనుమానాస్పదంగా భారీ స్థాయిలో నగదు లావాదేవీలు జరగడంతో ఐటీ అధికారులు సోదాలు చేశారనే పుకార్లు వచ్చాయి. ఈ మేరకు మల్లారెడ్డి హాస్పిటల్ ఛైర్మన్ భద్రారెడ్డి నివాసంలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించిట్లు జోరుగా ప్రచారం జరిగింది. ఆన్‌లైన్, నగదు రూపంలో ఇటీవల ఆర్థిక లావాదేవీలకు సంబంధించి భద్రారెడ్డి, కుటుంబ సభ్యులను ఐటీ అధికారులు ప్రశ్నించారని వదంతులు వచ్చాయి. ఈ సోదాల్లో ఆ సంస్థలో పనిచేసే సిబ్బంది మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని, వారిని ఇంట్లోనే ఉండాలని సూచించినట్లు పుకార్లు వ్యాపించాయి. కాగా గతంలోనూ ఐటీ,

2 లో

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్: పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు భారీ ఊరట లభించింది. ఫిక్స్‌డ్ టెన్యూర్, కాంట్రాక్ట్, అవుట్ సోర్స్ పద్ధతిలో పనిచేస్తున్న12055 ఉద్యోగుల సేవలను మరో ఏడాది పాటు తెలంగాణ ప్రభుత్వం పొడిగించింది. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ వరకు వారి సేవలను పొడిగిస్తూ రేవంత్ ప్రభుత్వం జీవో జారీ చేసింది. వారి సేవల పొడిగింపు జరగకపోవడంతో సాంకేతిక కారణాలతో జీతాలు ఆగిపోయాయి. జీవో జారీతో వారి మూడు నెలల పెండింగ్ జీతాల ప్రాసెసింగ్ పూర్తికానుంది. ఆర్థిక శాఖ నుంచి పంచాయతీ రాజ్ శాఖకు నిధులు చేరాయి. నేడో, రేపో ఉద్యోగుల ఖాతాల్లో జీతాలు జమ కానున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటనతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వానికి ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు.

## రేవంత్ సర్కార్‌పై రాహుల్ ప్రశంసలు

న్యూఢిల్లీ, జులై 24: రేవంత్ రెడ్డి సర్కార్‌పై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ప్రశంసల జల్లు కురిపించారు. తెలంగాణలో కుల గణనను ప్రభుత్వం స్ఫూర్తిదాయకంగా నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు. గురువారం న్యూఢిల్లీలో ఏఐసీసీ నూతన కార్యాలయం



ఇందిరా భవన్‌లో తెలంగాణలో కుల గణన సర్వేపై సీఎం రేవంత్ రెడ్డి ప్రవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తెలంగాణలో కుల గణన సర్వే చేపట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. 55 ప్రశ్నలతో క్షేత్ర స్థాయిలో ఇంటింటికీ వెళ్లి ఈ కుల గణన చేపట్టారని రాహుల్ వివరించారు. విజయవంతంగా కుల గణన నిర్వహించడమంటే అంత ఈజీ కాదన్నారు. రేవంత్ సహా కాంగ్రెస్ పార్టీ నేతలు అంచనాలకు మించి రాణించారని కితాబు ఇచ్చారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయిగా నిలుస్తుందని రాహుల్ అభివర్ణించారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

## తెలంగాణకు సోలార్ బూస్ట్: రైతులకు 450 మెగావాట్ల విద్యుత్, 20 వేల పంపులు

గ్రిడ్-కనెక్టెడ్ సోలార్ పవర్ ప్లాంట్లుకు ఆమోదం లభించిందని, అలాగే 20,000 సౌర వ్యవసాయ పంపులను కూడా మంజూరు చేశారు" అని కిషన్ రెడ్డి తెలిపారు.
తెలంగాణకు అపారంగా ఉన్న సౌరశక్తి సామర్థ్యాన్ని గుర్తు చేస్తూ కిషన్ రెడ్డి తెలంగాణ సర్కార్‌పై తీవ్రమైన విమర్శలు చేశారు. "2026తో స్కీమ్ ముగుస్తుంది. అయితే ఇప్పటివరకు తెలంగాణలో పలు ప్రాంతాల్లో అమలు శూన్యంగా ఉంది. దీనిని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతున్నాను. ఇప్పటి వరకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నది పూర్తి సత్యం" అని కిషన్ రెడ్డి విమర్శించారు.
స్కీమ్ కింద రైతులు తమ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని వ్యవసాయ పంపులకు స్వయం శక్తిని పొందవచ్చు. మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపించి ఆదాయం వనరుగా మార్చుకోవచ్చు. దీని ద్వారా డీజిల్ ఆధారిత పంపుల నుంచి విముక్తి లభిస్తుంది. పర్యావరణానికి మేలు చేకూరుతుంది.

## ఈ నెల 26న తెలంగాణ జాగృతి లీడర్ శిక్షణ ప్రారంభం

పెట్టుకుంది.రాజకీయాలపై అవగాహన
తెలంగాణ సమాజంలో మార్పు తీసుకురావాలంటే, యువత, మహిళలు నాయకత్వ బాధ్యతలు తీసుకోవాలని కవిత పేర్కొన్నారు. ఈ శిక్షణలో పాల్గొనే వారికి నాయకత్వం, కమ్యూనికేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడంతో పాటు, తెలంగాణ సంస్కృతి, చరిత్ర, రాజకీయాలపై అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని యువతకు స్ఫూర్తినిచ్చే వేదికగా ఉంటుందని నిర్వాహకులు ఆశిస్తున్నారు.
బీఆర్ఎస్ విద్యార్థి విభాగం
అదే రోజు నాచారంలోని %ఎచీ=% కన్వెన్షన్‌లో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు ప్రధాన వక్తలుగా పాల్గొననున్నారు. యువ విద్యార్థులను రాజకీయంగా చైతన్యవంతం చేయడం, వారి సమస్యలను అర్థం చేసుకోవడం, రాష్ట్ర అభివృద్ధిలో వారి పాత్రను బలోపేతం చేయడమే ఈ సమావేశం లక్ష్యం. విద్య, ఉపాధి, సామాజిక న్యాయంపై చర్చలు జరపడంతో పాటు, విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇస్తారు.

# మల్లారెడ్డికి నోటీసులు

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు మల్లారెడ్డి కుటుంబానికి సంబంధించిన ఆస్తులపై సోదాలు నిర్వహించి లెక్కల్లో చూపని నగదును స్వాధీనం చేసుకున్నారని వదంతులు వ్యాపించాయి.ముఖ్యంగా రెండ్రోజుల క్రితం భద్రారెడ్డి భార్య ప్రీతిరెడ్డి.. హైదరాబాద్‌లో బీజేపీ నాయకులను కలిశారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఆమె సహచరులు, బీజేపీ నాయకులు చిత్రీకరించిన బ్యానర్లను కూడా ఏర్పాటు చేశారు. బీజేపీ నేతలని ప్రీతిరెడ్డి కలిసిన క్రమంలో ఐటీ సోదాలు అని వదంతులు వ్యాపించడం చర్చనీయాంశంగా మారింది. మల్లారెడ్డి సంస్థలపై ఐటీ సోదాల జరిగాయని ప్రచారం జరగడంపై ఆయన కోడలు ప్రీతిరెడ్డి క్లారిటీ ఇచ్చారు. కాళోజీ యూనివర్సిటీ ఇచ్చిన ఫిర్యాదుతో వరంగల్ పోలీసులు ఇక్కడకి వచ్చారని ప్రీతిరెడ్డి తెలిపారు.మల్లారెడ్డి సంస్థలపై ఐటీ సోదాలు జరిగాయని ప్రచారం జరగడంపై మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి స్పందించారు. ఐటీ అధికారులు తమ ఇళ్లపై సోదాలు చేస్తున్నారనే విషయంలో వాస్తవం లేదని చెప్పుకొచ్చారు. 2022లో పీజీ సీట్ల విషయంలో కాళోజీ యూనివర్సిటీ ఇచ్చిన ఫిర్యాదుతో వరంగల్ పోలీసులు ఇక్కడికి వచ్చారని తెలిపారు. పోలీసుల దర్యాప్తులో భాగంగా నోటీసులు అందజేశారని తెలిపారు. ఉదయం 6 గంటలకు అధికారులు రావడంతో ఐటీ అధికారులుగా కొందరు ప్రచారం చేస్తున్నారని ఇందులో వాస్తవం లేదని మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి పేర్కొన్నారు.

## కేటీఆర్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేముల చిన్న



**ఉప్పల్, జూలై 24 ( నమస్తే హైదరాబాద్):**బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా గురువారం బంజారాహిల్స్ నంది నగర్ లో వారి నివాసంలో కేటీఆర్ ని తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేముల చిన్న కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు వేముల చిన్న, సంపత్ రావు, శివ, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320- ఈ గవర్నర్ మదన్ మోహన్ రేపాల




నమస్తే హైదరాబాద్ ): నల్గొండ జిల్లా కేంద్రంలోని గురువారం ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన సన్మాన కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన గవర్నర్ గా మదన్ మోహన్ రేపాల కి లయన్ సభ్యులు సన్మానం చేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాము చెడు మార్గం వైపు వెళ్లకుండా యువతకు మార్గదర్శనం చేయడం, అనాథలకు అండగా ఉంటుంది నిస్వార్థంగా లయన్స్ ఇంటర్నేషనల్ పేద ప్రజల కొరకు నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, భువనగిరి లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన పరమేశ్వర్ రెడ్డి

### పొలిపాక అంజయ్య జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి






**ఉప్పల్, జూలై 24 ( నమస్తే హైదరాబాద్ ):** హెచ్ బి కాలనీ డివిజన్‌అధ్యక్షులు పొలిపాక అంజయ్య జన్మదినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అంజయ్య కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంజయ్య పార్టీ పటిష్టతకు నిర్విరామంగా కృషి చేశారని, తన జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం విద్య పై తనకు ఉన్న మక్కువను ప్రతిబింభిస్తుందని పేర్కొన్నారు.
రేవంతన్న సర్కార్ విద్యావ్యస్థలో విప్లవాత్మక మార్పులు చేపట్టి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుందని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బాగా చదువుకొని, ఉన్నత విద్యను అభ్యసించి బాధ్యత గల పౌరులుగా తమ పాఠశాలకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్,నవీన్ ,జెమినీ, వేణు, యాదగిరి, రాజు, ఉదయ్ కిరణ్, మల్లేష్, సుజాత, నవీన్, కిషోర్,నిక్కీ, రజిత, జ్యోతి, సురేషగౌడ్, హర్ష రెడ్డి, సుబ్బు, యాకుబ్, సమయ్య, కిషోర్ ,కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ బిఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన గుడి మధుసూదన్ రెడ్డి రెడ్డి

**ఉప్పల్, జూలై 24 ( నమస్తే హైదరాబాద్):**భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి కల్వకుంట్ల తారక రామారావు దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం
ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మదుసుధన్ రెడ్డి ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుడి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో మరోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేటీఆర్ ఎప్పటికప్పుడు కాంగ్రెస్ ను నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న కేటీఆర్ మరెన్నో



ఇలాంటి పుట్టినరోజు జరుపుకోవాలని గుడి మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు.

## గ్రేటర్ బిఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు






**ఉప్పల్, జూలై 24 ( నమస్తే హైదరాబాద్):**బి ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం నాచారం డివిజన్ లో గ్రేటర్ బిఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై డివిజన్ లోని సుమారు 100 మంది వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కేటీఆర్ పుట్టినరోజు కేకును ఎమ్మెల్యే కట్ చేసి పంపిణీ చేయడం జరిగింది
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీని నిలదీస్తున్న కేటీఆర్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం,మహా మాయి దేవి విశేషపూజలు, అన్న ప్రసాద వితరణ



**ఉప్పల్, జూలై 24 ( నమస్తే హైదరాబాద్ ):**ఉప్పల్ లోని శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం లో ఆషాడ మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది,ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పాజి బలవంత చారి,బిక్షపతి,రాజగోపాల చారి,శ్రీనివాస్,చోల్లేటి పురుషోత్తం చారి,బ్రహ్మచారి,శ్రీనివాస్,శ్రీధర్, పల్లెర్ల గోపి,సతీష్,రాజు, శ్రీనివాస్,రాజ మల్లేష్ చారి,బజార్ జగనాథ్ గౌడ్,శామీర్ పేట హనుమంత్



రెడ్డి,కృష్ణ రెడ్డి,సాగర్,దాసోజు ప్రవీణ్,కృష్ణ రెడ్డి,మామిల్ల బాలరాజ్,మేకల దయసాగర్ రెడ్డి,గుండాల అనిల్ రెడ్డి,నర్సింహా చారి,తీగ విట్టల్ రావు,నర్సింగ్ రావు,తురాయి దాస్,మహేష్,జగన్,బిక్షపతి, ప్రభుదాత్,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి రమేష్,వెంకటయ్య,కుమార్,భాస్కర్,చారి,పాపయ్య గౌడ్,రాజు,సందీప్,మహేష్ కుమార్,భవాని శంకర్,బింగి దీపు గౌడ్,యాపురం శ్రీనివాస్,మాడువు లక్ష్మణ్, సంతోష్ కుమార్,బంటి,శ్రీను,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్, యాది గౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ హోంశాఖ మంత్రి మహమూద్ అలీ**





**ఉప్పల్, జూలై 24( నమస్తే హైదరాబాద్ ):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి కార్యనిర్వహక అధ్యక్షులు కేటిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, మాజీ హోం శాఖ మంత్రి మహమూద్ అలీ ముఖ్య అతిథులుగా విచ్చేసి చిలు కా నగర్ డివిజన్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది.అనంతరం నినాదాలతో హ్యాపీ బర్త్ డే కేటీఆర్, లాంగ్ లీవ్ కేటీఆర్ అంటూ స్వీట్లు పంచుకొని ఇలాంటి బర్త్ డేలు కేటీఆర్ మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుల బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, రామాంజనేయులు, బాలకృష్ణ, గౌడ్, యాదగిరి, పోచయ్య, ఎండి మహమూద్, ఎండి షఫీ, శ్యామ్, బాలు, బంటి గౌడ్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో బిఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





**ఉప్పల్, జూలై 24 ( నమస్తే హైదరాబాద్ ):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సందర్భంగా ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఉప్పల్ లోని వీటి కమాన్ దగ్గర బిఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరపడం జరిగింది. కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉద్యమకారులు, మహిళా నాయకురాలు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

# ఘట్కేసర్ లో ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు





**ఘట్కేసర్ జూలై 24 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీలో ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు(కే టీ ర్) జన్మదిన సందర్భంగా ఘట్కేసర్ టౌన్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి తెలంగాణ అభివృద్ధి, ఐటీ మరియు పరిశ్రమలు తెలంగాణలో స్థాపించడానికి కేటీఆర్ కృషి చాలా ఉంది అని, ఈరోజు తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి రంగం అగ్రగామిగా నిలబడడానికి కారణం కేటీఆర్ అని, ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐటి రంగాన్ని బ్రెస్ట్ పట్టించిన సంగతి మీ అందరికి తెలుసా అని, మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, మళ్లీ ఐటి రంగాన్ని తెలంగాణ రాష్ట్రంలో పెద్ద మొత్తంలో స్థాపించడానికి కృషి చేస్తారని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. కేటీఆర్ సేవలు రాష్ట్రానికి కాక దేశాన్ని కూడా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్, సహకార బ్యాంక్ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం పాల సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, ఆసుపత్రి సూపర్డెంట్ అనురాధ, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగ నాయకులు, కార్యకర్తలు సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కేటీఆర్ బర్త్డే సందర్భంగా బుక్కులు పంపిణీ చేసిన బిఆర్ఎస్ కార్యకర్తలు




**ఘట్కేసర్ జూలై 24 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అదిలాబాద్ గ్రామంలో కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లో బుక్కులు పంపిణీ చేసిన బిఆర్ఎస్ కార్యకర్తలు మంకం రవి, అల్లం శంకర్, బద్దం శంకర్, కూరం మల్లేష్, గ్యార వెంకటేష్, ఆరుట్ల బాలరాజ్, ప్రవీణ్ రెడ్డి, పూస సురేందర్, పొగాకు మహేందర్, అబ్బోళ్ల నాగేష్, అబ్బోళ్ల వెంకటేష్.
వారు మాట్లాడుతూ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, త్వరలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆశ భవన్ వ్యక్తం చేశారు.

## బండారు దత్తాత్రేయని కలిసిన చిలుక విజయ రావు

**నమస్తే హైదరాబాద్ (హైదరాబాద్):** హిమాచల్ ప్రదేశ్ మరియు హర్యానా రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన బండారు దత్తాత్రేయ ని కలిసిన బిజెపి రాష్ట్ర నాయకులు చిలుక విజయరావు హైదరాబాదులోని రాంనగర్ లోని వారి నివాసం లో కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది



## ఎమ్మెల్యే గాంధీకి గుల్మొహర్ పార్క్ కాలనీ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేత



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** గుల్మొహర్ కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని గురువారం ఎమ్మెల్యే గాంధీని కలిసి కాలనీ అధ్యక్షుడు కె. షైక్ ఖాసిం ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ వారు మాట్లాడుతూ గుల్మొహర్ కాలనీ నుంచి పాత బాంబే హైవే వైపు వెళ్లే మార్గం చాలా ఇబ్బందిగా ఉందని,ఈ ప్రాంతం బీహెచ్ఈఎల్ నుండి వచ్చే వాహనాల వలన కూడా ట్రాఫిక్ జాములతో సమస్యలు ఏర్పడుతున్నాయని. రోడ్డుపై విద్యుత్ స్తంభాలు, ఉన్న కారణంగా రోడ్లులో ట్రాఫిక్ మరింతగా పెరిగి ఉదయం, సాయంత్రం వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని అన్నారు.ద్విచక్ర వాహనాలు, కార్లు కాలనీ లోపలి నుండి వెళ్తుండటంతో కాలనీ వాసులకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఈ విషయంపై అధికారులకు చాలా సార్లు పిర్యాదు చేశామని, కాగా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఎమ్మెల్యే గాంధీకి వివరించారు.రోడ్ల విస్తరణ చేపట్టి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని అన్నారు.దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తానని,అదేవిదంగా నల్లగండ్ల చౌరస్తా విస్తరణ పనులు చేపట్టి, ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ కెవిబి సుబ్బారావు, గుల్ జనరల్ సెక్రెటరీ ఆనంద్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ విల్సన్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగండ్ల అపర్ణ సైబర్ జోన్ గేటెడ్ కమ్యూనిటీలో పర్యటించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గల అపర్ణ సైబర్ జోన్ గేటెడ్ కమ్యూనిటీ వాసుల విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీ వాసులు తో సమావేశమై ఎక్కడ ఉన్నా సమస్యలు అడిగి తెలుసుకుని నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటీలో చెత్త సేకరణ పనులు నిబంధనల ప్రకారం ప్రతి రోజు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పారిశుధ్య పనులు క్రమబద్ధంగా కొనసాగేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని అన్ని తెలిపారు.సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసిన వెంటనే అవసరమైన నిధులు మంజూరు చేయించి పనులను వేగంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ శీరీష, ఏఎంఓ హెచ్ శ్రీకాంత్ రెడ్డి,ఎ ఈ రషీద్,అపర్ణ సైబర్ జోన్ గేటెడ్ కమ్యూనిటీ ప్రెసిడెంట్ లలిత్ చౌదరి,రాజీవ్ సింగ్ గారు, సిద్ధార్థ రెడ్డి,జోన్ గేటెడ్ కమ్యూనిటీ వాసులు జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది, సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్, శేఖర్, సుమన్, తిరుపతి, రాజు, గోవింద్, చందు, ప్రకాష్ వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.



**ధర్మసాగర్ (నమస్తే హైదరాబాద్):** ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కర్త వల్లపురెడ్డి రామ్ రెడ్డి అన్నారు. నారాయణగిరి గ్రామంలో అర్హులైన పేదలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాలతో వల్లపురెడ్డి రామ్ రెడ్డి అందించారు. నారాయణగిరి గ్రామంలో పలువురు లబ్ధిదారులు రావుల సతీష్ రెడ్డి, రావుల జపాల్ రెడ్డి, వక్కల రజినీకాంత్, బండి భిక్షపతి లకు నూతన రేషన్ కార్డు మంజూరు కాగా గురువారం రేషన్ కార్డును స్వయంగా అందించారు. పేదలకు రేషన్ కార్డులు అందిస్తున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. ఈ సందర్భంగా రేషన్ కార్డులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి, వల్లపురెడ్డి రామ్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాషబోయిన రాజు, గంటే కృష్ణ, బండి భిక్షపతి పాల్గొన్నారు

# ధర్మసాగర్ మండల కేంద్రంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ధర్మసాగర్ (నమస్తే హైదరాబాద్) :**ధర్మసాగర్ మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి జన్మదిన వేడుకలు బీ ఆర్ ఎస్ పార్టీ మండల ఇంచార్జి కర్ర సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి కేటీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బొడ్డు ప్రభుదాస్,లాల్ మహ్మద్,మామిడి రవీందర్,సొంపెల్లి కరుణాకర్,లక్క శ్రీనివాస్ ,బైరపాక జోజి, చాడ కుమార్,బెరే మధుకర్,కుర్సపల్లి రమేష్, రాజారపు సుమన్, అనంతపురం కమలేశ్,గుర్రపు ప్రవీణ్, గంగారపు రాజు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానుల మధ్య బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# విద్యార్థుల సామర్థ్యం పెంచేలా కృషి చేయాలి

పెద్దపల్లి కల్చరల్, జూలై 24 ప్రభుత్వ పాఠశాలలపై కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఇందులో భాగంగా గురువారం పెద్దపల్లి సుభాష్నగర్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు చదివింది అర్థం చేసుకునే సామర్థ్యం పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు తయారు చేసిన టీఎల్ఎంను ఉపాధ్యాయులు ఉపయోగిస్తున్న బోధనోపకరణాలు, సామగ్రిని తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. గుణాత్మకమైన బోధనపై దృష్టి సారించి మంచి ఫలి తాలను సాధిస్తూ విద్యార్థుల సంఖ్యను పెంచాలని, వసతులు సమకూర్చా లని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారిని ఆదేశించారు. తహసీల్దార్ రాజయ్య, ఏఎంఓ షేక్, హెడ్ మాస్టర్ మనోహర్ రావు తదితర అధికారులు ఉన్నారు. జిల్లాలో జరగనున్న జీపీఓ సర్వేయర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం నిర్వహించిన జిపిఓ, లైసెన్స్ సర్వేయర్ పరీక్షలపై అదనపు కలెక్టర్ వేణుతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు.

## చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం పెద్దవడుగూరు మండలంలోని బస్టాండ్ దగ్గర చౌడేశ్వరి దేవి అమ్మవారి కి కాయగూరలతో అలంకరణ చేశారు. శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ చౌడేశ్వరీ దేవి కొలిచేవారికి కొంగు బంగారం. ఆషాడమాసం చివరి రోజైన అమావాస్యను పురస్కరించుకుని అమ్మవారికి ఉదయాన్నే అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా వస్త్రాలతో, పూలమాలలతో, నిమ్మకాయలతో అలంకరించి ప్రతేక పూజలు చేశారు. కుంకుమార్చన చేశారు. రాత్రి ఆలయప్రాంగణంలో దీపాలు వెలిగించి భక్తులు తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు ఆలయ కమిటీ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# ప్రజా ప్రభుత్వం లోనే వానకొండయ్య గుట్ట అభివృద్ధి అభివృద్ధి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు అని చెప్పుకునే సుందర్ రాంరెడ్డి మా ప్రజా ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఎండోమెంట్కు కోసం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజలు అడగగానే కోటి రూపాయలు సాంక్షన్ చేయించి ఆర్డర్ కాపీ కూడా తీసుకువచ్చారని అన్నారు. గతంలో బి ఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు 2023లో కోటి రూపాయల నిధులు తెచ్చి ఏం అభివృద్ధి చేశారని గొప్పలు చెప్పుకుంటున్నారనీ ఎద్దేవా చేశారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పై బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తే సహించదలేదని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. రైతుల కోసం కాలువలో నీళ్ల తేవడానికి సంబంధిత అధికారులతో ఎలా ప్రణాళిక చేయాలో మా ఎమ్మెల్యేకి తెలుసనీ అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాదయాత్ర పేరు పెట్టి కాలువలో తిరగడం మొదలుపెట్టారని అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలలో అధికారంలో ఉ ఒడి ఏం చేశారని నల్ల శ్రీరాములు ఆరోపించారు. వాన కొండయ్య గుట్ట జాతరకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండాలని కోటి రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మా ప్రజా ప్రభుత్వంలోనే పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని దిమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని..

# కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర సర్కార్ బీసీ సంఘాల డిమాండ్..

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు రేపు అనగా శుక్రవారం జరిగే ఛలో ఢిల్లీ.. భాగీదారీ న్యాయ సమ్మేళనం- కాంగ్రెస్ పార్టీ ఓబిసి విభాగం లో భాగంగా ఢిల్లీలో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ , ఇతర నేతలతో, నాయకులతో కలిసి పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కుల సర్వే విధివిధానాలు, కుల గణన సర్వే శాస్త్రీయబద్ధంగా చేసిన తీరుపై సమీక్షా సమావేశం జరిగిందన్నారు.నేటి పరిస్థితుల్లో సామాజిక, విద్య మరియు ఆర్థికంగా %బాదీజ%ల అభివృద్ధి కోసం ఉద్యమం అవసరమని పేర్కొన్నారు.దీనికోసం రాష్ట్రం పంపిన బిల్లులు ఆమోదానికి కేంద్రంతో పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు.



# కుటుంబ సమేతంగా హరిహర వీరమల్లు సినిమాని తిలకించిన జనసేన నాయకులు -ప్రేమ కుమార్



**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్) :** భ్రమరాంబ సినిమా హాల్లో ఉదయం 7గంటల ఆటను జనసేన పార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ , గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం, వీర మహిళ అధ్యక్షురాలు కావ్య



మండపాక , జనసేన నాయకులు ,వీర మహిళలు మరియు అభిమానుల తో బాణాసంచారాలు కాల్చుతూ,ర్యాలీతో వచ్చి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు సినిమా లోని చిత్రపటమునకు పాలాభిషేకం చేసి సినిమాని తిలకించారు.

# దేవర్పుల మండల కేంద్రంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని గురువారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రానున్నదని దిమాను వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పని చేసి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. సందర్భంగా నాయకులు కార్యకర్తలు జై తెలంగాణ జై కేటీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశం, మండల అధికారి ప్రతినిధి సుడిగేలా హనుమంతు, బిసి సెల్ మండల అధ్యక్షుడు మేకల సంపత్, పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య,మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్, కారు పోతుల బిక్షపతి, జోగు సోమ నరసయ్య,కారు పోతుల యాదగిరి, గండిపల్లి యాకయ్య,జేరిపోతుల సాయిలు, మాజీ సర్పంచ్ చింత యాదగిరి, సీతారాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడు బస్వ వెంకన్న, లోడంగి వెంకటేశ్వర్లు, తాటిపల్లి మహేష్, గుండె రమేష్, ఉడత రాజకుమార్, గొల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గేమ్ నాయక్, బండి నరసింహులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బారి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**నమస్తే హైదరాబాద్ :** జిల్లాలో రానున్న మూడు రోజులు విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అత్యవసర సమయంలో తప్ప బయట తిరగరాదని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.వర్షం కారణంగా ప్రయాణ సమయంలో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది కావున పరిమిత వేగంతో నడపాలి, అతివేగం వల్ల వాహనాలు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉ ఒడరాదు.అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. ఉద్రుతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదన్నారు. నది,నీటి వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని తెలిపారు. పిల్లలను, వృద్ధులను ఒంటరిగా



బయటకు పంపవద్దని చెప్పారు. జిల్లా పోలీసు శాఖ 24లె7 ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందిని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి కాల్ చేయాలని కోరారు.

# ఢిల్లీ లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలతో సమావేశం..





**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన సర్వే ఎంపైరికల్ డేటా ఆధారంగా స్థానిక సంస్థలు,విద్యా , ఉద్యోగాల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచుతూ శాసనసభ లో చేసిన చట్టం గవర్నర్ నుండి రాష్ట్రపతి దగ్గర కి పంపిన బిల్లు ,అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ కేబినెట్ తీర్మానం గవర్నర్ వద్దకు ఆర్డినెన్స్ రిజర్వేషన్లపై భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘ సమావేశంఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్,మంత్రులు పొన్నం ప్రభాకర్,ఉత్తమ్ కుమార్ రెడ్డి,కొండా సురేఖ,వాకిటి శ్రీహరి.ఎక్స్పర్ట్ కమిటీ మెంబెర్స్ కంచె ఐలయ్యలతో మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు..

# ఎరువు లో దుకాణాలను తనిఖి




**నమస్తే హైదరాబాద్ :** వేమనపల్లి మండలంలోని క్యాతన్పల్లి గొర్లపల్లి, కల్మలపేట , ముల్కలపెట, సుంపుటం గ్రామాలలోని ఎరువుల దుకాణాలలో పోలీస్ అధికారులతో కలిసి వ్యవసాయ అధికారి తనిఖీలు నిర్వహించారు, ఇందులో బాగంగా బిల్ బుక్స్,స్టాక్ రిజిస్టర్,ఎరువుల నిల్వలు పరిశీలించడం జరిగింది,అధిక ధరలకు ఎరువులను అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించడం జరిగింది,అదే విధంగా ఎన్ని బస్తాల యూరియా ,డిఎ పి కాంప్లెక్స్ ఎరువుల నిల్వలు ఉన్నాయో ప్రతి రోజు షాప్ ముందు ప్రదర్శించాలని ఆదేశించారు.

# ఘనంగా కేటీర్ జన్మదిన వేడుకలు




మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 49వ జన్మదిన వేడుకలను గురువారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేతిరి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏల్లవుల కుమార్ యాదవ్ కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. కేతిరి రాజశేఖర్ మాట్లాడుతూ 18నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ,ఎప్పుడు ఎన్నికలు జరిగినా టిఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండ్రాతి భాస్కర్ పత్రి సుభాష్ ఉద్యమకారుడు హస్తం యాదగిరి పసులాది మల్లయ్య కేతిరి సమ్మక్క రంగరాజు విజయ ఆటో యూనియన్ నాయకుడు ఎండి సలీం భామల పెల్లి కిరణ్ పున్నం ప్రభాకర్ వీరాచారి గండ్రాతి నవీన్ సతీష్ కొత్తపెల్లి సునీల్ ఆడేపు అశోక్ బొల్లె సాంబయ్య గుమలాపురం హైమావతి ఎండి గౌస్య కుడికాల పద్మ ఈరెల్లి రజిత రంగు లక్ష్మి ఎండి జావిద్ ఎండి ఫిరోజ్ గంధం కిషోర్ పస్తం రవి ప్రసాద్ శ్రీనివాస్ దామెర లెనిన్ తదితరులు పాల్గొనడం జరిగింది

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి బీజేపీ పార్టీ పెద్దవంగర మండలం

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్ర శ్రీనివాసరెడ్డి







**నమస్తే హైదరాబాద్ :** మండల కేంద్రంలోని మండల పార్టీ అధ్యక్షులు కట్టోజు భాస్కరాచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అన్ని స్థానాలలో పోటీ చేస్తుందని అన్నారు. బిజెపి గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలో విజయం సాధించాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నేరుగా నిధులు విడుదల చేసి గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. గ్రామాలలో జరిగే ప్రతి అభివృద్ధి పనిలో కేంద్ర ప్రభుత్వం భాగ్యస్వామం ఉందని నరేంద్ర మోడీ సహకారంతోనే పల్లెల్లో సిసి రోడ్లు వీధిలైట్లు, వైకుంఠధామలు, ఇంటింటికి మరుగుదొడ్లు ,పేదలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, పేద ప్రజలకు ఆస్మాన్ భారత్ కార్డులు, ప్రతి ఒక్కరికి ఐదు కిలోల బియ్యం ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల స్థానిక ఎన్నికల ప్రభారీ రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి గారు, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్,మాజీ ఎంపీటీసీ సభ్యురాలు సాయిని ఝాన్సీ,అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ కుమార్ ,ఎస్టి మోర్చా కన్వీనర్ శ్రీనివాస్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన రాము, బీజేవైఎం మండల అధ్యక్షుడు సందీప్,మండల నాయకుల ఆనంద్, సోమన్న, హరీష్, రాజు, రవి, శ్రీకాంత్, విష్ణుమూర్తి, బాలు, శ్రీను, వెంకటనారాయణ, కిరణ్,శివ,నవీన్ తదితరులు పాల్గొన్నారు

# అధిక వర్షాలు కున్సుతుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కే యు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి చేసిన సీఐ రవికుమార్ ,




**నమస్తే హైదరాబాద్ :** భారీ వర్షాల కారణంగా బావుల వద్ద పొలాల వద్ద పాములు తేళ్ళు ఉండవచ్చు దయచేసి స్టార్టర్లు మోటార్లు ఆన్ ఆఫ్ చేసేటప్పుడు చూసుకోవాలనిమత్స్యకారులు చేపల వేటకు వెళ్ళేటప్పుడు చెరువులు, కుంటలలో నీటిని గమనించగలరని,పాత గోడల వద్ద, శిథిలావస్థలో ఉన్న ఇండ్లవద్ద నిలుచోవద్దని, ఏదైనా ప్రమాదం జరిగితేడయల్ 100.నంబర్ కు సమాచారం ఇవ్వాలని చెట్ల కింద కరెంట్ వైర్ల కింద ఉండవద్దని,వీలు అయినంతవరకు బయటికి వెళ్లకుండా ఉండాలని,జలుబు జ్వరం లాంటి సూచనలు ఉంటే తక్షణమే డాక్టర్ ను సంప్రదించాలని,పచ్చి చేతులతో కరెంట్ పనుల వద్దకు వెళ్లవద్దని,రోజువారి నిత్యావసరాలకు బయటికి వెళ్ళినా గొడుగు కాని, రెయిన్ కోటు కానీ ధరించగలరని యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి చెసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సుంకరి.రవి కుమార్,

# మండల బిజెపి కార్యకర్తలు మండలంలో స్థానిక ఎన్నికల జెడ్పిటిసి ఎంపిటీసీల స్థానాల గురించి సమావేశం



**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకుడు ధారా సింగ్**

**నమస్తే హైదరాబాద్ :** వీపనగండ్ల :వీపనగండ్ల మండల %దీజీూ% పార్టీ అధ్యక్షుడు ఆవుల నారాయణ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యక్రమం గురువారం రోజు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు ధారాసింగ్ మాట్లాడుతూ %గ్రుజ, వీుజస్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త సైనికులం లాగా పనిచేసే గెలుపే లక్ష్యంగా పనిచెయ్యాలన్నారు.కేంద్ర పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపి పార్టీ ని బలోపితం చేసి జడ్పిటిసి ఎంపీటీసీ స్థానాలను గెలిచేవిధంగా కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన....

# జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్

**నమస్తే హైదరాబాద్ :** గురువారం ఉదయం సుమారుగా పదకొండు గంటల సమయంలో నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్ ఎవరికీ ఎటువంటి సమాచారం లేకుండా, ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది..తనిఖీ లలో భాగంగా జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ లోని వివిధ రికార్డు లను పరిశీలించడం జరిగింది..ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ రిజిస్టర్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ కి వచ్చే పిటిషన్ లను నమోదు చేస్తున్నారా లేదా రోజుకి ఎన్ని పిటిషన్ లు వస్తున్నాయి వాటిని ఏ విధంగా పరిష్కరిస్తున్నారు అని రిసెప్షన్ ఉమెన్ కానిస్టేబుల్ మహాలక్ష్మి అడిగి తెలుసు కొని తగు సూచనలు ఇవ్వడం జరిగింది..తదుపరి పోలీస్ స్టేషన్ లాక్ అప్ రూమ్ ని పరిశీలించడం జరిగింది.. లాకప్ రూమ్ ని ఏవిదంగా నిర్వహిస్తున్నారు అని డ్యూటీ లో వున్న హెడ్ కానిస్టేబుల్ ని అడిగి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది... పోలీస్ స్టేషన్ లోన ఏఎస్ఐ ల తో మాట్లాడుతూ.. సరిగ్గా నేమ్ ప్లేట్ మరియు యూనిఫామ్ సరిగ్గా లేనందున వారికీ వార్నింగ్ ఇవ్వడం జరిగింది డ్యూటీ లో వున్న ప్రతి ఒక్కరు యూనిఫామ్ ని సరిగ్గా సరియైన విధంగా నిబంధనలకు అనుగుణంగా ధరించాలని చెప్పడం జరిగింది. మళ్ళీ ఇలాంటి తప్పులు చేస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తదుపరి సి ఐ. నాగార్జున, డి.ఎస్.పి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన దొంగతనాల ఇన్వెస్టిగేషన్ ఎంత వరకు వచ్చింది అని తెలుసుకున్నారు.. పట్టణం లో జరిగిన దొంగతనాలను చేధించి, దొంగతనాలు




జరగకుండా పెట్రోలింగ్ చేయాలనీ సూచించారు. మరియు పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశీలించి వర్షాకాలంలో పెరిగే పిచ్చి మొక్కలను తొలగించి, దోమలు లేకుండా చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సూచించారు..కల్వకుర్తి పట్టణం శరవేగం గా అభివృద్ధి చెందుతున్న పట్టణం ఇందులో కాలనీ లు పెరుగుతుండడం తో కొన్ని కాలనీలు దూరంగా ఉండి జనసంచారం తక్కువగా వున్న ప్రాంతాలలో తప్పకుండ ఆయా కాలనీ ప్రజలు, కాలనీ సంఘాలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

కమాన్‌పూర్, జూలై 24 ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు గురువారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ అన్ని క్యాడర్ల బదిలీలు, పదోన్నతుల షెడ్యుల్ విడుదల చేయా లన్నారు. జీహెచ్‌ఎం, స్కూల్ అసిస్టెంట్, పీఎస్ హెచ్‌ఎం ఖాళీలను పదోన్న తుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. జీవో నెంబర్ 25ను సవరించి, ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను ఉండాలని, 40 మంది విద్యార్థు లున్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండా లని సూచించారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులు, రిటైర్డ్ పెన్షన్ బెనిఫిట్లు విడు దల చేయాలని పేర్కొన్నారు. యూఎస్పీసీ స్టీరింగ్ కమిటీ నాయకులు సదయ్య, రాజు, మల్లేశ్వర్ రావు, రమేష్, నంబయ్య, శంకర్, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఎలిగేడు, మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పక్షాన డిప్యూటీ తహసీల్దార్ కిరణ్ కుమార్‌కు వినతి పత్రం ఇచ్చారు. అన్ని కేడర్ల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాలు చెల్లించాలన్నారు. యూఎస్‌పీసీ నాయకులు కుమారస్వామి, అప్పిడి సంతోష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రాములు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణహిత ముంపు వరద బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలి.

**నమస్తే హైదరాబాద్ :**వేమనపల్లి మండలంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఏటా మధుకర్ ఆధ్వర్యంలో, ముల్కలపేట, రాచెర్ల గ్రామాల మధ్య ఉన్నటు వంటి పంట చేలలో గత వారం రోజుల క్రింద ప్రాణహిత నుండి బ్యాక్ వాటర్ రావడం కారణంగా చేలలో వేసిన పత్తి మొక్కలు నీట మునిగి వందల ఎకరాల్లో వరద ముంపుకి రైతులు నష్టపోవడం జరిగింది, అయినప్పటికీ ఇప్పటి వరకు వేమనపల్లి మండల అధికారులు ఎవరూ కూడా వచ్చి చూసి పరిశీలించిన దాఖలాలు లేవు, అలాగే ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే ఈ ప్రాంత రైతులు నష్టపోతే వారికి న్యాయం చేయాలనే ఆలోచన లేదు, రైతుల ప్రభుత్వం అని చెప్పుకునే ఈ ప్రభుత్వం రైతు నష్టపోయిన రైతును పట్టించుకున్న పాపాన పోలేదు, ప్రతి సంవత్సరం ప్రాణహిత నది పరివాహక ప్రాంతంలో రైతులకు నష్టం జరుగుతున్న ఈ ప్రాంతాన్ని పాలిస్తున్న ప్రజాప్రతినిధులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది, ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సర్వే చేపట్టి నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని భారతీయ జనతా పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో, మండల ప్రధాన కార్యదర్శులు ఎనుముల వెంకటేష్, కొప్పుల చరణ్ రాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మడే శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు నూనూరి రమేష్ గౌడ్, బిజెవైఎమ్, నాయకులు కంపెల అజయ్ కుమార్, బీజేపీ మండల నాయకులు కొత్తూరి పోచం, కోటారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

## బీజేపీ పార్టీ పెద్దవంగర మండలం

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్ర శ్రీనివాసరెడ్డి



**నమస్తే హైదరాబాద్** మండల కేంద్రంలోని మండల పార్టీ అధ్యక్షులు కట్టోజు భాస్కరాచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అన్ని స్థానాలలో పోటీ చేస్తుందని అన్నారు. బిజెపి గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలో విజయం సాధించాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నేరుగా నిధులు విడుదల చేసి గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. గ్రామాలలో జరిగే ప్రతి అభివృద్ధి పనిలో కేంద్ర ప్రభుత్వం భాగ్యస్వామం ఉందని నరేంద్ర మోడీ సహకారంతోనే పల్లెల్లో సిసి రోడ్లు వీధిలైట్లు, వైకుంఠధామలు, ఇంటింటికి మరుగుదొడ్లు ,పేదలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, పేద ప్రజలకు ఆస్మాన్ భారత్ కార్డులు, ప్రతి ఒక్కరికి ఐదు కిలోల బియ్యం ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల స్థానిక ఎన్నికల ప్రభారీ రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి గారు, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్,మాజీ ఎంపీటీసీ సభ్యురాలు సాయిని ఝాన్సీ,అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ కుమార్ ,ఎస్టి మోర్చా కన్వీనర్ శ్రీనివాస్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన రాము, బీజేవైఎం మండల అధ్యక్షుడు సందీప్,మండల నాయకుల ఆనంద్, సోమన్న, హరీష్, రాజు, రవి, శ్రీకాంత్, విష్ణుమూర్తి, బాలు, శ్రీను, వెంకటనారాయణ, కిరణ్,శివ,నవీన్ తదితరులు పాల్గొన్నారు

# నారాయణపురం (పాలెం నారం) లో ఉచిత కంటి వైద్య శిబిరం

**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని నారాయణపురం (పాలేన్నారం)లో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామానికి చెందిన సూర్యాపేట లైన్స్ క్లబ్ మెంబర్ కమదన ఫిరోజ్ కుమార్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ వారి డాక్టర్స్ చేత ఉచిత పరీక్షలతో పాటు కండ్ల అద్దాలు,ఔషధాలు పంపిణీ చేయడంతో పాటు శస్త్ర చికిత్సలను ఉచితంగా చేస్తామని తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 300మంది పైగా పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తమ్మనబోయిన శంకర్, మాజీ ఎంపీటీసీ మండవ శైలజ చిన్న, మాజీ పి.ఎ.సి.ఎస్. చైర్మన్ పల్లారామిరెడ్డి, రిటైర్డ్ టీచర్ కమదన మట్టపల్లి రావు, దేశబోయిన నరసింహారావు,పధిర వీరబాబు,బూర మల్లయ్య, బూర వెంకన్న, మామిడి శ్రీను తమ్మనబోయిన శ్రీను, దేశబోయిన జానకిరాములు, మండవ గోపయ్య, మరియు ప్రజలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్ప లోని పలు కాలనీలలో నీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు

## తక్షణమే స్పందించి కాలనీ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేసిన ఎమ్మెల్యే నాగరాజుకు కృతజ్ఞతలు తెలియజేసిన కాలనీ వాసులు....







**నమస్తే హైదరాబాద్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలోని బట్టుపల్లి రాజీవ్ గృహకల్ప ఇందిరమ్మ కాలనీల సమస్యలలో భాగంగా కాలనీలో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి సంబంధిత మున్సిపల్ అధికారులకు సమాచారం అందజేయగా నేడు వారు క్షేత్రస్థాయిలో పర్యటించి లైన్ రిపేర్ చేయించి నీళ్ళ సమస్యను పరిష్కరించారు...రాజీవ్ గృహకల్ప కాలనీ లో నీళ్ల సమస్య ఉన్న విషయం తెలియజేయగావెంటనే స్పందించి సమస్య పరిష్కరించేలా కృషి చేసిన ఎమ్మెల్యే నాగరాజుకి మరియు మున్సిపల్ అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసిన రాజీవ్ గృహకల్ప నాయకులు, కాలనీవాసులు....

# భారీ వర్ష సూచనలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



- కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.
- కూలీ పోయే ఇండ్లల్లో ఉండడం ప్రమాదం...!
- వాగులు, చెరువుల వద్దకు వెళ్లరాదు...!
- వాగుల, లోతట్టు ప్రాంతాల వద్దకు సెల్ఫీలు వెళ్ళవద్దు.
- విద్యుత్ స్తంభాల పక్కన జాగ్రత్తగా ఉండాలి...!
- వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు విద్యుత్ పట్ల జాగ్రత్త.
- ప్రయాణ సమయంలో రోడ్లపై వాహనాలు నిదానంగా నడపాలి.

**నమస్తే హైదరాబాద్ :** అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, ప్రజల భద్రత దృష్ట్యా అన్ని మండలాల్లోని పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అవసరమైన చోట హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయాలని, సిబ్బందిని నియమించాలని, ఇతర శాఖల అధికారులతో సమన్వయంగా పని చేయాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు సూచించారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ఫార్మర్స్, మీటర్స్ తో జాగ్రత్తగా ఉండాలి. నీటి ప్రవాహం వద్ద సెల్ఫీలు దిగవద్దు ప్రమాదాల%% బారినపడవద్దు అని ఎస్పి గారు అన్నారు. ప్రయాణ సమయంలో వాహనాలను నిదానంగా నడపాలి అని కోరారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులతో అత్యవసర టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఎస్పి గారు వర్ష ప్రభావం సమీక్షించి ఆదేశాలు ఇచ్చారు. ప్రతి మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలని ఆదేశించారు.అధిక వర్షాల వల్ల జిల్లాల్లో నీటి ఉద్రితికి ప్రభావితం అయ్యే నదులు, వాగులు, మరియు చెరువులు:- సూర్యాపేట రూరల్, పెనపహడ్ మండలాల పరిధిలో మూసీ వాగు,కృష్ణా నది ప్రాంతం,మద్దిరాల, నూతనకల్ మండలాల్లో ప్రవహించే పాలేరు వాగు,తుంగతుర్తి మండలం వెలుగుపల్లి రుద్రమచేరువు,చింతలపాలెం మండలం పులిచింతల బ్యాక్ వాటర్ ప్రాంతం,కోదాడ పెద్ద చెరువు, అనంతగిరి పరిది పాలేరు, మున్నేరే వాగు, మోతే పరిది నర్సింహాపురం వద్ద పాలేరు బ్యాక్ వాటర్, విబులపురం వద్ద వాగు,నేరెడుచర్ల పరిది మూసీ వాగు, దిర్సించర్ల చెరువు,పాలకవీడు, మఠంపల్లి మండలం కృష్ణా నది.

పైన తెలిపిన పరివాహ ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్పి గారు సూచించారు. వాటి దరిదాపుల్లో పిల్లలు, యువకులు సెల్ఫీలు తీయడానికి, ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన ముఖ్య సూచనలు:

లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న వారు అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలి.వాగులు, కాలువలు, చెరువులు, రిజర్వాయర్లు వద్దకు వెళ్లరాదు.

చెట్ల కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు.

విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదు.

వాహనదారులు వర్షంలో జాగ్రత్తగా, నెమ్మదిగా ప్రయాణించాలి. రహదారుల్లో ఏర్పడిన గుంతల వల్ల ప్రమాదం జరిగే అవకాశముంది.

వర్షాలకు చిన్న బ్రిడ్జిల వద్ద నీరు ఎక్కువగా ప్రవహిస్తున్నప్పుడు వాటిని దాటేందుకు ప్రయత్నించరాదు.

చెరువుల కట్టలు తెగిపోవచ్చునన్న అనుమానాలున్న చోట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీస్ సాయం పొందవచ్చు.

జిల్లా ప్రజల రక్షణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని, పోలీసు శాఖ సూచనలు పాటిస్తూ అందరూ సహకరించాలని ఎస్పీ గారు కోరారు.

# జెడ్పీటీసీ . ఎంపీటీసీ ఎన్నికలకు బిజెపి నాయకులు సన్నద్ధం కావాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి శ్రేణులు సన్నద్ధం కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అన్ని స్థానాలలో పోటీ చేస్తుందని అన్నారు. బిజెపి గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలో విజయం సాధించాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నేరుగా నిధులు విడుదల చేసి గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. గ్రామాలలో జరిగే ప్రతి అభివృద్ధి పనిలో కేంద్ర ప్రభుత్వం భాగ్యస్వామం ఉందని నరేంద్ర మోడీ సహకారంతోనే పల్లెల్లో సిసి రోడ్లు వీధిలైట్లు, వైకుంఠధామలు, ఇంటింటికి మరుగుదొడ్లు ,పేదలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, పేద ప్రజలకు ఆస్మాన్ భారత్ కార్డులు, ప్రతి ఒక్కరికి ఐదు కిలోల బియ్యం చొప్పున ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల స్థానిక ఎన్నికల ప్రభారీ జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమన్, అసెంబ్లీ కో కన్వీనర్ సుంకర్నేని కోటేశ్వర్, జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ రాష్ట్ర నాయకులు కన్నయ్య అసెంబ్లీ లీగల్ సెల్ కన్వీనర్ గుగులోతు వాసు నాయక్, ఎస్టి మోర్చా కన్వీనర్ ధరవ శ్రీనివాస్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు దామర ఆంజనేయులు, ఉప్పల మహేష్, ధరావత్ పరమేష్, మండల నాయకులు మేటి శ్రీనివాస్, గుగులోతు లక్ష్మణ్ శాకాపురం సంపతయ్య, గూగులోతు చందర్, సుధాకర్, బోయిని రామకృష్ణ, ధరావత్ అజయ్ నాయక్, మచ్చ ప్రశాంత్ తదితరులు పాలుగోనారు.

# ఉపరాష్ట్రపతి అధికారిక నివాసాన్ని సీలు చేశారా..? అసలు నిజం ఇదే..

జగదీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.. ఆరోగ్య కారణాల దృష్ట్యా వైద్యుల సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నానని తన రాజీనామా లేఖలో ధన్‌ఖడ్ పేర్కొన్నారు. అయితే.. ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించగా.. వెంటనే ఆమోదించారు. అయితే.. జగదీప్ ధన్‌ఖడ్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన తర్వాత.. సోషల్ మీడియాలో అనేక ఊహగానాలు, అసత్య ప్రచారాలు మొదలయ్యాయి.. ఈ వాదనలలో ఇదొకటి.. ఉపరాష్ట్రపతి అధికారిక నివాసాన్ని సీలు చేశారని, రాజీనామ వెంటనే మాజీ ఉపరాష్ట్రపతిని వెంటనే తన నివాసాన్ని ఖాళీ చేయమని కోరారని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి ఈ వాదన నిజం కాదు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (%ూ×దీ%) ఫ్యాక్ట్ చెక్ ఈ వాదనను పూర్తి నకిలీదిగా పేర్కొనడంతోపాటు.. అసత్య ప్రచారంగా స్పష్టంచేసింది. తప్పుడు సమాచారాన్ని పట్టించుకోవద్దని %ూ×దీ% తెలిపింది. ఏదైనా వార్తను షేర్ చేసే ముందు దానిని ఎల్లప్పుడూ అధికారికంగా నిర్ధారించుకోవాలని సూచించింది. ధన్‌ఖడ్ త్వరలో ఉపరాష్ట్రపతి నివాసం నుండి బయలుదేరుతారు.. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన తర్వాత, జగదీప్ ధన్‌ఖడ్ ఈ వారం చివరి నాటికి తన ప్రభుత్వ నివాసాన్ని ఖాళీ చేయనున్నారు. ఆరోగ్య కారణాలతో ఆయన సోమవారం రాత్రి రాజీనామా చేశారు. నిబంధనల ప్రకారం, మాజీ ఉపరాష్ట్రపతికి జీవితాంతం ప్రభుత్వ వసతి లభిస్తుంది. ప్రస్తుతం ఆయన వస్తువులు ప్యాక్ చేశారని.. కొత్త వసతిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :**,రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించగల ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలో 6వ వార్డు మక్కా మసీదు వద్ద జరిగిన సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు.

రాష్ట్ర ప్రగతి ప్రదాత ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు పాలనలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాది లోనే చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు.

వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అందకపోతే వాటిగల కారణాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు... ఎవరైనా అర్హులు ఉండి పథకాలు అందరితో వారి వివరాలను సేకరించాలని అధికారులు ఆదేశించారువార్డులో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చినట్టయితే అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.పట్టణంలోని మక్కా మసీదు వద్ద 15వ ఆర్థిక సంఘం నిధులతో నూతనంగా నిర్మిస్తున్న 13 లక్షల రూపాయల సి.సి డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు.పట్టణంలో రోడ్ల వెడల్పు డివైడర్ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పట్టణాన్ని అత్యంత సుందరీకరణంగా తయారు చేయటానికి కృషి చేస్తానని తెలిపారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన కుపార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గతంలో స్కూలుకు వెళుతున్నప్పుడు దొరికిన బంగారాన్ని పోలీస్ స్టేషన్ లో అప్పుజెప్పి బాధితులకు అందేలా సహాయం చేసిన 6వ వార్డుకు చెందిన విద్యార్థి సోహెల్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ డి ఈ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ వార్డు నాయకులు షేక్ మున్నా, షేక్ ఫిరోజ్, సయ్యద్ అహ్మద్ బాషా, నసీర్, సలాం, దావూద్ అస్మత్, షేక్ మియా, రాజు, దావూద్ పార్టీ నాయకులు కంద్రా మాల్యాద్రి, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, ముచ్చు శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రూబీ, ఖాదర్ బాషా జియావుద్దీన్ నజీర్, కరిముల్లా, రావూరి రామకోటయ్య, గడ్డం మాలకొండయ్య, ముచ్చు వేణు, చుండూరి శ్రీను, మేడ మల్లికార్జున, అత్తంటి శ్రీహరి నాయుడు, కల్లూరి శైలజ, ఏస్తేరమ్మ, కంసాని మయూరి ద్రాక్షాయని, రసూల్ బి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో రాష్ట్ర గృహ నిర్మాణ, ఐ అండ్ పిఆర్ మంత్రి కొలుసు పార్థసారథి పర్యటన

## నెల్లూరు రూరల్, ఉదయగిరి, కందుకూరు నియోజకవర్గాల్లో పర్యటించనున్న మంత్రి



**నమస్తే హైదరాబాద్ :**, రాష్ట్ర గృహ నిర్మాణ, ఐ అండ్ పి ఆర్ మంత్రి కొలుసు పార్థసారథి జిల్లా పర్యటన ఖరారైంది. ఈనెల 25వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు రూరల్ మండల పరిధిలోని 17వ డివిజన్ వడ్డిపాలెంలో రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారు. అనంతరం 12.30 గంటలకు ఉదయగిరి నియోజకవర్గం వింజమూరులోని యాదవ బజార్లో స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పార్థసారథి పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 4.30 గంటలకు కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం భీమవరం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పార్థసారథి పాల్గొంటారు. అనంతరం విజయవాడకు బయలుదేరి వెళతారు.

# ప్రజల నాడీ తెలిసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్




**నమస్తే హైదరాబాద్ :** గత 22 రోజుల నుంచి పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పెదకూరపాడు నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామాలలో విస్తృతంగా సుడిగాలిలా పర్యటిస్తున్నారు తెదేపా అట్టహాసంగా మొదలుపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలలో వర్షాలు సైతం లెక్కచేయక ప్రజలతో మమేకమవుతున్నారు తల్లి, అమ్మ, పెద్దమ్మ, పెద్దాయన ,అంటూ పార్టీలకు అతీతంగా అందర్నీ పలకరిస్తూ సంక్షేమం, అభివృద్ధి, గ్యాస్ సిలిండర్లు ,పెన్షన్లు, తల్లికి వందనం సూపర్ సిక్స్ హామీలు తదితర పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ప్రజలను తానే స్వయంగా అడుగుతూ గ్రామాలలో సమస్యలు ఉన్నట్లయితే వెంటనే పరిష్కరిస్తూ ప్రజలకు దగ్గరగా పెదకూరపాడు నియోజకవర్గంలో చేరువయ్యారు చదువుకున్న వ్యక్తిగా, తెలివిగల యువఎమ్మెల్యేగా, ప్రజానాడి తెలిసిన వ్యక్తిగా ప్రజల్లో భాష్యం ప్రవీణ్ పేరు పొందుతున్నారు తన వద్దకు ఎలాంటి సమస్య వచ్చినా విద్యావేత్త కాబట్టి వెంటనే పరిష్కారం చేపట్టి పరిష్కారం చూపిస్తున్నారని నాయకులు అంటున్నారు పెదకూరపాడు నియోజకవర్గానికి మంచి ఎమ్మెల్యేగా కూటమి కార్యకర్తల్లో పేరు పొందారు కార్యకర్తలను పేర్లు పెట్టి పిలిచే స్వతంత్రం సంపాదించుకుంటే ఇంకా బాగుంటుందని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అంటుంది

# గుర్రం జాషువాకి ఘనమైన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రతినిధులు



**నమస్తే హైదరాబాద్ :**,ఎదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశనుసారం దేశ సామాజిక అసమానతలపై పోరాడి, కవిత్వం ద్వారా ప్రజా చైతన్యం రగిలించిన స్ఫూర్తి ప్రదాత, నవయుగ కవి చక్రవర్తి, పద్మభూషణ్, కవి కోకిల, కళా ప్రపూర్ణ, కవితా విశారద, కవి దిగ్గజం గుర్రం జాషువా గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమనికి సభధ్యక్షులుగా అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం నిర్వహించినాడు, ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీనివాసరావు వెన్నెగండ్ల కోటయ్య పసుపులేటి పాపిరెడ్డి రాయుడు సాంబశివుడు తిరువయు పాటి ఆంజనేయులు తాడిపోయిన కృష్ణమ్మ దుద్దులు విజయకుమార్ శిఖా నరసింహారావు సందేపాగు వెంకట్రావు సునీల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నెల్లూరు దగదర్తి ఎయిర్‌పోర్ట్ ప్రస్తుత స్థితి ఏంటి! ఎంపీ వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డి

**నమస్తే హైదరాబాద్ :**దగదర్తి ఎయిర్‌పోర్ట్ ప్రస్తుత స్థితి ఏమిటో తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర విమానయాన శాఖను కోరారు. లోక్‌సభలో ఈ మేరకు జాతీయ విమానాశ్రయాల అభివృద్ధి ప్రణాళిక అంశంపై గురువారంపలు ప్రశ్నలనువేశారు. 2047 నాటికి విమానాశ్రయాల సంఖ్యను 300 కు చేయాలనే ప్రభుత్వ ప్రణాళిక వివరాలు ఆరా తీశారు. రాష్ట్రాల వారీగా దేశంలోని ఎయిర్‌స్ట్రిప్‌ల వివరాలు, వాటిని విమానాశ్రయాలుగా అభివృద్ధి చేయడానికి తగిన ప్రణాళికలు, 2047 సంవత్సరానికి ప్రయాణీకుల రద్దీ, వంటి అంశాలపై ప్రశ్నించారు. దేశీయ, అంతర్జాతీయ రంగాల మధ్య అంచనా వేసిన ప్రయాణీకుల ట్రాఫిక్ డేటా విభజన వివరాలు, అంతర్జాతీయ హబ్‌గా దేశంలో ఏదైనా విమనాశ్రయాన్ని ఎంపిక చేశారా అని ఆరా తీశారు.

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహెల్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. దేశంలో కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం(జిఓఐ) 2008లో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల(జిఎఫ్ఎ) విధానాన్ని రూపొందించిందన్నారు. దీని ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సహా ఏదైనా విమానాశ్రయ డెవలపర్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయాలనుకుంటే, వారు తగిన స్థలాన్ని గుర్తించి, విమానాశ్రయ నిర్మాణం కోసం ప్రీ-ఫీజిబిలిటీ స్టడీని నిర్వహించి, కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనను సమర్పించాల్సి ఉంటుందన్నారు.ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లా దగదర్తి వద్ద గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం నిర్మాణానికి ఇన్ ప్రిన్సిపల్ విధానంలో 2016లో కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, ఇందుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ నెల్లూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ) మధ్య 2018లో రాయితీ ఒప్పందం అయిందన్నారు. ఆ తర్వాత దీనిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేసినట్లు చెప్పారు.

రీజినల్ ఎయిర్ కనెక్టివిటీని మెరుగుపరచడం, సాధారణ ప్రజలకు విమాన ప్రయాణాన్ని అందించడం కోసం అక్టోబర్ 21, 2016న ప్రాంతీయ కనెక్టివిటీ పథకం) - ఉడాన్ ను ప్రారంభించామన్నారు. దీనికోసం 25 నీటి విమానాశ్రయాలు, 64 హెలిప్యాడ్‌లతో సహా 215 ఆర్‌సీఎస్ విమానాశ్రయాలను గుర్తించినట్లు వివరించారు. దేశవ్యాప్తంగా 92 సేవలు అందించని విమానాశ్రయాలు(15 హెలిపోర్ట్‌లు %ద% 2 నీటి విమానాశ్రయాలతో సహా) కార్యాచరణలోకి వచ్చాయన్నారు.సేవలు అందించబడని విమానాశ్రయాలు, హెలిపోర్ట్‌లు, నీటి విమానాశ్రయాలను రూ.4500 కోట్లతో అభివృద్ధి చేసేందుకు భారత ప్రభుత్వం ఆమోదించిందని, అదనంగా, ఫేజ్-%××%లో మరో 50 విమానాశ్రయాలను పునరుద్ధరించడానికి రూ.1000 కోట్లకు ఆమోదం తెలిపిందన్నారు. ఇప్పటివరకు రూ.4604 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. ఈ పథకం కింద 3.14 లక్షల %=జూ% విమానాలను అనుసంధానించడం ద్వారా 153.59 లక్షలకు పైగా ప్రయాణికులు ప్రయోజనం పొందారని చెప్పారు.



భారతీయ విమానాశ్రయాలు కలిసి 2046-47 నాటికి 3000 మిలియన్ల మంది ప్రయాణీకులలో 300 మిలియన్ల అంతర్జాతీయ ప్రయాణీకులను, 2700 మిలియన్ల దేశీయ ప్రయాణీకులకు సేవలు అందించగలవని అంచనా వేసినట్లు చెప్పారు. దేశంలోని ఏ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ కేంద్రంగా ప్రత్యేకంగా నియమించలేదని పేర్కొన్నారు.

# నేడు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటన విజయవంతం చేయండి: పంగులూరి పుల్లయ్య, గోళ్ళ సురేష్ యాదవ్




**నమస్తే హైదరాబాద్ :**,ఏపీ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి శుక్రవారం కారంపూడి మండలంలో పర్యటిస్తారని టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పుంగులూరి పుల్లయ్య, మండల అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారంపూడి మండల కేంద్రంలో ఎస్సీకాలనీలో రూ. 15 లక్షలతో నిర్మిచనున్న మాల కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసి.., అదే కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం ఒప్పిచర్ల గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న బీసీ వడియరాజులకు సంబంధించిన కమ్యూనిటీ హాల్, రూ. 20 లక్షల తో నిర్మించనున్న ముస్లిం కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేస్తారన్నారు. కాబట్టి మండలంలోని కూటమినేతలో కార్యకర్తల అభిమానులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

# సింగపూర్‌కు సీఎం చంద్రబాబు.. పెట్టుబడులే లక్ష్యంగా టూర్..



ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు సింగపూర్‌లో పర్యటించనున్నారు. ఈ నెల 26 నుంచి 31 వరకు 6 రోజుల పాటు ఆయన ఆ దేశంలో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, ప్రముఖులతో భేటీ కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సీఎం.. రెండో విదేశీ పర్యటనగా సింగపూర్‌కు వెళుతున్నారు. బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌తో రాష్ట్రానికి పెట్టుబడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజెనెస్ విధానాలను వివరించి పెట్టుబడుదారులను ఆహ్వానించనున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ, 1053 కి.మీ తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి వివరించనున్నారు.అలాగే పారిశ్రామిక వేత్తలను పెట్టుబడులు పెట్టాల్సిందిగా సీఎం చంద్రబాబు కోరనున్నారు. 6 రోజుల పర్యటనలో సీఈవోలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. మొదటి రోజు సింగపూర్ సహా సమీప దేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల సంఘం నిర్వహించే 'తెలుగు డయాస్పోరా' సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఏపీలో పెట్టబడులపై ఆయా దేశాల వారిని ఆహ్వానించనున్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సీఎం పారిశ్రామిక వేత్తలను కోరనున్నారు.

విశాఖ పెట్టుబడుల సదస్సు లక్ష్యంగా..ఏపీలో పోర్టు ఆధారిత ప్రాజెక్టులు, సెమి కండక్టర్లు, ఏఐ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన పెట్టుబడులపై సీఎం చర్చించనున్నారు. ఈ ఏడాది నవంబరులో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు సింగపూర్ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించేందుకు గానూ ఆ దేశానికి చెందిన ప్రముఖులతోనూ సీఎం భేటీ కానున్నారు. డిజిటల్ ఎకానమీ, ఫిన్‌టెక్‌పై నిర్వహించే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో కూడా ముఖ్యమంత్రి పాల్గొంటారు. అలాగే సింగపూర్‌లో నిర్వహించే బిజినెస్ రోడ్ షోకు హాజరవుతారు. ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను కూడా సీఎం సందర్శించనున్నారు.

# పెరుగుతున్న మున్నేటి వరద ప్రవాహం.. అధికారులని అలర్ట్ చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం: జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో మున్నేటి వరద ప్రవాహం అంతకంతకు పెరుగుతోంది. ఖమ్మంతోపాటు మున్నేటికీ ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తోండటంతో మున్నేరుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. నగరంలో మున్నేటి వరద ప్రవాహాన్ని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇవాళ(గురువారం జులై 24) పరిశీలించారు. మున్నేటి వరద పరిస్థితిని పరిశీలించి అక్కడి నుంచే అధికారులతో మాట్లాడారు మంత్రి తుమ్మల నాగేశ్వరావు. జిల్లా కలెక్టర్ అనుదీప్, ఉన్నతాధికారులతో మాట్లాడి యంత్రాంగమంతా అప్రమత్తం కావాలని ఆదేశించారు. గత ఏడాది కనీవిని ఎరుగని రీతిలో మున్నేటికి వరద ముప్పు రావడంతో వందలాది మంది నిరాశ్రయులుగా మారారని చెప్పుకొచ్చారు. మళ్లీ అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. మున్నేటి పరివాహ ప్రాంతాల ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజల రక్షణ కోసం చేపట్టాల్సిన అన్ని రకాల చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులకి మార్గనిర్దేశం చేశారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం జరగడానికి వీల్లేదని.. అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ధేశించారు. వర్షాల పరిస్థితి ఎలా ఉంది..

# సినిమా



## పునీత్‌తో ఉన్న ఈ పిల్లాడు ఇప్పుడు హీరో అయిపోయాడు.

దివంగత నటుడు పునీత్ రాజ్ కుమార్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. కన్నడ హీరోనే అయినప్పటికీ తెలుగు రాష్ట్రాల్లోనూ అతనికి చాలా మంది అభిమానులు ఉన్నారు. చిన్నతనంలోనే స్టార్ హీరోగా ఎదిగిన అప్పు నాలుగేళ్ల క్రితం గుండెపోటుతో కన్నుమూశాడు. అయితే తన సినిమాలు, సామాజిక సేవా కార్యక్రమాల రూపంలో ఇప్పటికీ అభిమానుల గుండెల్లో ఉన్నాడీ కన్నడ హీరో. ఇక పునీత్ ను ఆదర్శంగా తీసుకునే ఎంతో మంది సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెడుతున్నారు. నటులుగా రాణిస్తూ తమ కంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలో ఇటీవలే ఓ కొత్త హీరో కూడా సినిమాల్లోకి అడుగు పెట్టాడు. మొదటి సినిమాలోనే అద్భుతమైన డ్యాన్సులు, ఫైట్లతో ఆకట్టుకున్నాడు. యాక్టింగ్ పరంగా కూడా మంచి మార్కులే అందుకున్నాడు. ఈ క్రమంలో కొందరు సినీ అభిమానులు, నెటిజన్లు ఈ యంగ్ హీరోను పునీత్ రాజ్ కుమార్ తో పోల్చుతున్నారు. ఇద్దరినీ కంపేర్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెడుతున్నారు. ఇవి నెట్టింట బాగా వైరలవుతున్నాయి. అలా పై ఫొటో కూడా అందరినీ ఆకట్టుకుంటోంది. మరి అందులో పునీత్ తో ఉన్నదెవరో గుర్తు పట్టారా? అతను మరెవరో కాదు ఇటీవలే జూనియర్ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన మాజీ మంత్రి గాలి జనార్ధన రెడ్డి కుమారుడు కిరిటీ. జూనియర్ సినిమా రిలీజ్ నేపథ్యంలో అతని చిన్ననాటి ఫొటోలు నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి.తెలుగు, కన్నడ భాషల్లో ఒకేసారి జూనియర్ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.జూలై 18న రిలీజైన ఈ సినిమమా థియేటర్లలో బాగానే సందడి చేస్తోంది. కిరిటీ డ్యాన్సులు, ఫైట్లకు ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. ముఖ్యంగా వైరల్ వయ్యారీ సాంగ్ లో శ్రీలీలకు పోటీగా కిరిటీ వేసిన స్టెప్పులు జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ ను గుర్తకు తెచ్చాయంటున్నారు ఫ్యాన్స్.







## రాత్రంతా నానబెట్టిన మెంతుల నీటిని తీసుకోవడం వల్ల అదిరిపోయే ప్రయోజనాలు..

మెంతులు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. రోజూ మెంతులు నానబెట్టి నీళ్లు తాగడం మలబద్ధకాలను నివారిస్తుంది. మెంతులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడతాయి, ఇది మధుమేహం నివారణలో సహాయపడుతుంది. మెంతులు మీ శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటి ద్వారా మీరు అనేక రోగాలకు దూరంగా ఉండవచ్చు. మెంతులు మీ మెటబోలిజాన్ని వేగవంతం చేస్తాయి. బరువు తగ్గించడంలో కీలకమైన పాత్ర పోషిస్తాయి. మెంతుల నీరు చర్మ ఆరోగ్యాన్ని పెంచుతుంది. ఇది ఫ్రీ రాడికల్స్‌ను తొలగించి, చర్మాన్ని నిగారించడానికి సహాయపడుతుంది. మెంతులు నానబెట్టిన నీటిని ప్రతిరోజు ఉదయాన్నే తాగడం వల్ల మీరు చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

మెంతి నీరు అజీర్ణం, ఉబ్బరం, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో అధిక ఫైబర్ కంటెంట్ ఉంటుంది. దీని వల్ల ఆరోగ్యం మెరుగు పడేందుకు ఎంతగా ఉపయోగపడుతుంది. ఈ నీరు ఆకలిని అణచివేయడం, జీవక్రియ రేటును పెంచడం, కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించడం ద్వారా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇలా తయారు చేసిన మెంతి నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎల్‌డిఎల్ (చెడు) కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి మొత్తం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీని వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగకుండా అడ్డుకుంటుంది.

మెంతినీరు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. మధుమేహం లేదా ఇన్సులిన్ నిరోధకత కలిగిన వ్యక్తులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరంలో ఆర్మోన్ల సమతుల్యతకు మెంతి నీరు అద్భుతంగా పని చేస్తుంది. మెంతి నీరు దాని ఫైటోఈస్ట్రోజెన్ కంటెంట్‌కు ప్రసిద్ధి చెందింది. ఇది హార్మోన్ల అసమతుల్యతను నియంత్రించడంలో సహాయపడుతుంది. మెంతి నీళ్లలో యాంటీ ఇన్ఫ్లమేటరీ ఎఫెక్ట్స్ ఉండే కాంపౌండ్స్ ఉంటాయి, ఆర్థరైటిస్, ఆస్తమా వంటి ఇన్ఫ్లమేషన్-సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.



## వర్షాకాలంలో ఐస్ క్రీమ్ తింటూ ఎంజాయ్ చేస్తున్నారా..?

వర్షాకాలంలో వాతావరణంలో మార్పుల కారణంగా వేడి వేడి ఆహారాలు తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని నిపుణులు అంటున్నారు. దీనికి విరుద్ధంగా చల్లని ఆహారాలు తీసుకోవడం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా, వర్షాకాలం, చలికాలంలో ఐస్ క్రీం వంటి ఆహారాలు తినడం వల్ల జలుబు, దగ్గు, ఛాతీ బిగుతుగా అనిపించడం వంటి సమస్యలు వస్తాయి. అంతే కాదు, కొన్ని రకాల ఇన్ఫెక్షన్లకు కూడా కారణం కావచ్చు అంటున్నారు నిపుణులు.

ఐస్ క్రీంలో చక్కెర, కేలరీలు, అనవసరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇది ఊబకాయం, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయని అంటున్నారు. శీతాకాలం, వర్షాకాలంలో ఐస్ క్రీం తినడం వల్ల శరీరంలో ట్రైగ్లిజరైడ్, కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయని చెప్పారు.. ఇది డయాబెటిస్‌కు కూడా దారితీస్తుందని అంటున్నారు. అలాగే వర్షాకాలంలో ఐస్ క్రీం తినడం వల్ల జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. గొంతు నొప్పి వంటి సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. అంతే కాదు, వర్షాకాలంలో ఐస్ క్రీం తినడం వల్ల మెదడులోని నరాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. తలనొప్పి, దంత సమస్యలు వచ్చే అవకాశం కూడా ఎక్కువ. ఐస్ క్రీం తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దీనివల్ల ఊబకాయం కూడా వస్తుంది. కాబట్టి, ఐస్ క్రీం అంటే మీకు ఎంత ఇష్టం ఉన్నప్పటికీ వర్షాకాలంలో ఐస్ క్రీం తినకపోవడమే మంచిదని చెబుతున్నారు

## స్క్వాడ్‌లో చోటిస్తావ్.. ప్లేయింగ్ 11 నుంచి తప్పిస్తావ్.. రోహిత్ ఫ్రెండ్‌పై అంత ఈగో ఎందుకయ్యా గంభీర్



యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో, భారత జట్టు ఇంగ్లాండ్‌కు వారి స్వంత గడ్డపై గట్టి పోటీ ఇస్తోంది. యువ భారత జట్టు మొదటి మూడు మ్యాచ్‌లలో బంతి, బ్యాట్‌తో సందర్శక జట్టుతో సమఉజ్జీగా నిలిచింది. అదే సమయంలో, ఆండర్సన్-టెండూల్కర్ టెస్ట్ సిరీస్‌లోని నాల్గవ మ్యాచ్ మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో జరుగుతోంది. అక్కడ కోచ్ గంభీర్ ప్లేయింగ్ ఎలెవన్ నుంచి ఒక స్టార్ ఆటగాడిని తొలగించాడు.

ప్రత్యేకత ఏమిటంటే, కోచ్ గంభీర్‌కి ఈ ఆటగాడితో ఉన్న ఈగో కారణంగా అతనికి ప్లేయింగ్ ఎలెవెన్‌లో అవకాశం ఇవ్వడం లేదని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు, కోచ్ గంభీర్, కెప్టెన్ ఖచ్చితంగా ఇంగ్లీష్ జట్టుతో జరిగే జట్టులో ఈ ఆటగాడికి అవకాశం ఇవ్వగలరని భావించారు. కానీ మరోసారి ఈ స్టార్ ఆటగాడిని కోచ్, కెప్టెన్ విస్మరించారు.

ఒక్క అవకాశం ఇవ్వడంలేదుగా..

భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో నాల్గవ మ్యాచ్‌లో, వాషింగ్టన్ సుందర్ స్థానంలో టీం ఇండియా ప్రధాన కోచ్ కుల్దీప్ యాదవ్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆడటానికి అవకాశం ఇవ్వవచ్చని అందరూ భావించారు. కానీ, కెప్టెన్ గిల్ ప్లేయింగ్ ఎలెవన్‌ను వెల్లడించినప్పుడు, కుల్దీప్ యాదవ్ పేరు మరోసారి అందులో లేదు.

అంటే నాలుగో టెస్ట్ లో కుల్దీప్ యాదవ్ మరోసారి బెంచ్ పై కూర్చోవడం కనిపిస్తుంది. అయితే, ఇంగ్లాండ్ పర్యటనలో కుల్దీప్ యాదవ్‌కు అవకాశం ఇవ్వకపోవడంపై జట్టు ప్రధాన కోచ్, కెప్టెన్ చాలా విమర్శలు ఎదుర్కొన్నారు.

టీమిండియా స్టార్ చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ 2024 అక్టోబర్ 16న బెంగళూరులో న్యూజిలాండ్‌తో భారతదేశం తరపున తన చివరి టెస్ట్ ఆడాడు. ఆ తర్వాత అతను జట్టుకు దూరంగా ఉన్నాడు.

2017లో భారతదేశం తరపున టెస్ట్ అరంగేట్రం చేసిన కుల్దీప్ 2024లో 5 టెస్ట్‌లు ఆడాడు. అయితే, గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి, అతను ఇప్పటివరకు ఒక టెస్ట్ మాత్రమే ఆడగలిగాడు. అప్పటి నుంచి అతను జట్టుకు దూరంగా ఉన్నాడు లేదా ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం ఇవ్వడం లేదు. 2024-25 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి ముందు కుల్దీప్ పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడు. అయినప్పటికీ అతన్ని జట్టులో చేర్చలేదు. ఇంగ్లాండ్ పర్యటనలో అతను మైదానంలో ఉన్న ఆటగాళ్లకు డ్రింక్స్ అందించే పనిలో నిమగ్నమయ్యాడు.

గౌతమ్ గంభీర్ వన్డేల్లో మాత్రమే అవకాశం ఇస్తాడా..?

గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్ అయినప్పటి నుంచి కుల్దీప్ యాదవ్ వన్డే క్రికెట్ మాత్రమే ఆడుతున్నాడు. టెస్ట్‌లలో అతను బెంచ్ మీద ఉంటున్నాడు. టీ20లలో అతను పూర్తిగా జట్టుకు దూరంగా ఉన్నాడు. 2024 జూన్ 29న జరిగిన టీ20 ప్రపంచ కప్‌లో కుల్దీప్ భారతదేశం తరపున తన చివరి టీ20 మ్యాచ్ ఆడాడు. ఆ సమయంలో రాహుల్ ద్రవిడ్ టీం ఇండియా ప్రధాన కోచ్‌గా ఉన్నాడు. అప్పటి నుంచి కుల్దీప్ ఈ ఫార్మాట్‌లోకి తిరిగి రాలేకపోయాడు. దీని అర్థం గౌతమ్ గంభీర్ తన అహంకార ఘర్షణ కారణంగానే భారత యువ చైనామన్ స్పిన్నర్‌కు అవకాశం ఇవ్వడం లేదని స్పష్టమవుతోంది.

కుల్దీప్ యాదవ్ కెరీర్..

భారత జట్టు స్టార్ చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ 2017 లో భారతదేశం తరపున మూడు ఫార్మాట్లలో అరంగేట్రం చేశాడు. కానీ, టెస్టులతో పాటు, అతనికి వన్డేలు, టీ20 లలో ఆడటానికి చాలా అవకాశాలు లభించాయి. ఈ సమయంలో అతను తనను తాను నిరూపించుకున్నాడు. కుల్దీప్ భారతదేశం తరపున 113 వన్డేల్లో 181 వికెట్లు పడగొట్టాడు.

కాగా, అతను 40 %u20×% మ్యాచ్‌ల్లో 69 వికెట్లు పడగొట్టాడు. అదే సమయంలో, కుల్దీప్ 13 %టాణ×%లలో 24 ఇన్నింగ్స్‌లలో 56 వికెట్లు పడగొట్టాడు. ఇందులో ఇంగ్లాండ్‌పై 21 వికెట్లు ఉన్నాయి. అయితే, కుల్దీప్‌కు ఇంకా టీం ఇండియా టెస్ట్ జట్టులో తగినంత అవకాశాలు అందుకోలేదు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..